

వివరాలు మెయిన్‌లో

మార్కెట్ యార్డులో ధాన్యం చోరీ..


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 28 ఆగస్టు , 2026 | పేజీలు :6


## ప్రేమానురాగాల బంధం

# రక్షాబంధన్



### నేడే రాఖీ పండుగ

### మహిళలతో కిటకిటలాడిన దుకాణాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం రాఖీ పండుగ, అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి, శ్రావణ మాసంలో హిందువులు అతి పవిత్రమైన పండుగగా భావించి అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని పంచుకుంటారు. రాఖీ అనేది ఒక ఆభరణం లాంటిది. మంచి రంగుతో తయారైన దారం కాగితంలో రాఖీని తన శ్రేయస్సుకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి తన సోదరుడికి ముంజేతికి కట్టేది రాఖీ. రాఖీకట్టి సోదరుడికి మంగళ హారతులిచ్చి సోదరుడు అందించే కానుకలను అందుకుని సోదరుని నోరు తీపి చేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. అన్నా నీ అనురాగం ఎన్నో జన్మల పుణ్యం ఫలం అంటూ ఈ రాఖీ పండుగను సొంత అన్నా చెల్లెళ్లే కాకుండా సోదరుడిగా భావించే ఎవరి చేతికైనా మహిళలు రాఖీ కట్టి సోదర ప్రేమను ఆప్యాయతను పంచుతారు.ఈ ఆచారం మానవ సంబంధాలను అత్యున్నత స్థాయిలో నిలుస్తుంది. నన్నని దారంతో పెనువేసుకుపోయిన ఈ అనుబందాన్ని మానవీయ దృక్పదంతో చూస్తే అత్మీయ అనురాగాలను ఇట్టే తెలుపుతుంది. ఇదే రాఖీ కున్న విలువ, యజ్ఞో పవీత ధారణ యజ్ఞము అనగా యాదము ఉపవీతము అంటే దారము అని అర్థం యాగము చేత పునీతమైన దారాన్ని జంధ్యంగా ధరించడం కూడా ఆచారం ఉపనయనాంతరం వచ్చే శ్రావణ పూర్ణిమ రోజున జంద్యానికి కట్టిన జింక చర్మాన్ని విడిచి నూతన జంద్యాన్ని ధరించటం వైదిక సంప్రదాయంలో ఒకటి. అందుకే జంధ్యాలు ధరించే వారంతా శ్రావణ పూర్ణిమ రోజున కొత్త జంద్యాలను దేవుడి ముందు ఉంచి ధరించడం ఆచారంగా వస్తుంది. ఇంత పవిత్రమైన శ్రావణ పౌర్ణమి రోజున మహిళలు, బాలికలు మార్కెట్లో లభ్యమవుతున్న రంగురంగుల రాఖీలను విరివిగా కొనుగోలు చేసి సోదరుల ముంజెతిని రాఖీలతో నింపేస్తారు. రాఖీ పౌర్ణమీని పురస్కరించుకుని నల్లగొండ బస్టాండ్ ఆడపడుచులతో కిక్కిరిసిపోయింది.

**అన్నా చెల్లెళ్ల అనుబంధానికి గుర్తు రాఖీ : విశ్వనాధుల లెనిన్, పానగల్.**

రాఖీ పండుగా అన్నా చెల్లెళ్ల అనుబంధానికి గుర్తు రాఖీ పౌర్ణమి మని విశ్వనాధుల లెనిన్ అన్నారు. ఇంట్లో సందడిగా మా అక్కా చెల్లెళ్లు అందరు ప్రతి సంవత్సరం నాకు రాఖీ కడతారు. రక్షా బంధన్ అన్నాచెల్లెళ్ల మధ్య మరింత ధృడ బంధాన్ని పెంచుతుందని కష్టసుఖాల్లో తోడబుట్టిన అక్కాచెల్లెళ్లను మరువ కూడదనే బాధ్యతను చేతికి రాఖీ కట్టిన రాఖీ గుర్తు చేస్తుంది అన్నారు.

**అన్నాచెల్లెళ్ల మధ్య ఆత్మీయత:పబ్బు వీరస్వామి గొల్లగూడ**

అన్నా చెల్లెళ్ల మధ్య అత్మీయ అనుబంధాన్ని పెంచేది రాఖీ వండుగా అని పబ్బు వీరస్వామి గుర్తు చేశారు. రాఖీ వండగా వచ్చిందంటే ఎంతో సంతోషం ప్రతి రాఖీ పండుగకు మా అక్క చేల్లేకు ఇంటికి వచ్చి రాఖీ కడుతారు. నేను ఇచ్చే కానుకలను స్వీకరించి ఆరోజంతా కుటుంబ సభ్యులతో అన్ని విషయాలు మాట్లాడుకోని రోజంతా ఉల్లాసంగా గడిపేస్తాం.

**ప్రేమ ఆప్యాయతలను పంచేది రాఖీ: కందికంటి రాములమ్మ..నల్లగొండ**

రాఖీ పండుగా అన్నా చెల్లెళ్లకు ప్రేమాప్యాయతను పంచుతుందని కందికంటి రాములమ్మ అన్నారు. ఈపండుగకు ఓ ప్రత్యేకత ఉంది, తోబుట్టిన అక్కాచెల్లెళ్లు ఎక్కడ ఉన్నా రాఖీ పౌర్ణమి వచ్చిందంటే సోదరులను వెతుక్కుంటు వచ్చి రాఖీ కట్టి నోరు తీపిచేసి తమ ప్రేమ అప్యాయతను పంచుతుందని ఈ పండుగా వచ్చిందటే ఎంతో ఆనందంగా ఉంటుందని ఈ పండుగకు తప్పక పుట్టింటికి వెళ్లి మా సోదరులకు రాఖీలు కట్టి ఈ రోజంతా సంతోషంగా గడుపుతానని అన్నారు.

**ప్రతి సంవత్సరం పుట్టింటికి వెళ్తా :గాదరి కలమ్మ చందనపల్లి**

రాఖీ పౌర్ణమి వచ్చిందంటే ప్రతి సంవత్సరం తప్పకుండా పుట్టింటికి వెళ్ళి తమ సోదరులకు రాఖీ కడుతానని గాదరి కలమ్మ తెలిపారు. ఎక్కడ ఉన్నా రాఖీ పండుగ వచ్చిందంటే పుట్టింటికి పోయి తమ నలుగురు సోదరులకు రాఖీకట్టి బాగోగులు తెలుసుకుని కుటుంబ విషయాలు మాట్లాడుకుంటూ సంతోషంగా గడుపుతాం..





## ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

### డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ఓటు బలమైన పునాది అని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు.గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా మునుగోడు గ్రామ పంచాయతీ ఆవరణలో మండల ఎన్నికల అధికారులు నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.సామాన్య,మధ్యతరగతి,నిరుపేదల ఓట్లు గల్లంతు కాకుండా కాంగ్రెస్ బీఎల్ఏలు కృషి చేశారని, అందుకే ఓటర్ల తొలగింపు జాబితా చాలా తక్కువగా ఉందని కొనియాడారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విలువనిచ్చే కాంగ్రెస్ పేదల పార్టీగా వెలుగొందుతోందని ప్రశంసించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇంచార్జి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేశారన్నారు. బెంగాల్, బీహార్ లో బీజేపీ కుట్రపూరితంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, నేడు తెలంగాణలో బీజేపీ ద్వంద్వ వైఖరిని సమర్థవంతంగా తిప్పికొట్టామని అన్నారు.ఇంకా మిగిలి ఉన్న నూతన మార్పులు, చేర్పులపై బీఎల్ఏలు దృష్టి సారించాలని తప్పిపోయిన,క్రమరహితంగా ఉన్న ఓటర్లకు తగు సమాచారం ఇచ్చి ఓటర్ లిస్టులో పేర్లు ఉండేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ నేలపట్ల నరేశ్,సర్పంచ్ పాలకూరి రమాదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నా రెడ్డి,మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,ముచ్చపోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 21 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిరుపేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదోవ పట్టిస్తూ విక్రయిస్తున్న అక్రమ వ్యాపార గుట్టును మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఛేదించారు. మండల పరిధిలోని అవంతిపురం గ్రామంలో గల శ్రీ లక్ష్మి గణపతి ఆగ్రో ప్రొడక్ట్స్ రైస్ మిల్ ఆవరణలో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో రూరల్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ తనిఖీలలో ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు అందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, మిల్లుకు తరలించినట్లు తేలింది. అక్కడ ఆ బియ్యాన్ని పాలిషింగ్ చేయించి, ఇతర కంపెనీల కొత్త సంచులలో రీప్యాకింగ్ చేసి బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించడానికి నిందితులు ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడుల్లో సుమారు రూ.లక్షల విలువైన 21 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని (420 బస్తాలు), రవాణాకు ఉపయోగిస్తున్న ఒక ఐషర్ మినీ డిసిఎం వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణా, నిల్వ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన సోమ రామకృష్ణతో పాటు చిమ్మట వెంకన్న, చిమ్మట లోకేష్, వాహన డ్రైవర్ సయ్యద్ నదీమ్ లను గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో ప్రధాన నిందితుడు రామకృష్ణ వివిధ ప్రాంతాలలోని తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుంచి నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ధరకు బియ్యం సేకరిస్తున్నట్లు వెల్లడైంది. సేకరించిన ఆ బియ్యాన్ని వెంకన్న, లోకేష్ లు మిషన్లలో పాలిష్ చేసి కొత్త బస్తాల్లోకి మార్చే ప్రక్రియలో సహకరిస్తుండగా, సయ్యద్ నదీమ్ వాహనం ద్వారా రవాణా చేస్తున్నట్లు స్పష్టమైంది. కాగా మొదటి నిందితుడు రామకృష్ణపై గతంలోనూ వివిధ పోలీస్ స్టేషన్లలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి 13 కేసులు నమోదై ఉన్నాయని అధికారులు తెలిపారు. పేదల బియ్యాన్ని దారి మళ్లించి అక్రమ సంపాదనకు అలవాటుపడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దందాలో భాగస్వాములైన మరికొందరి వివరాలను సేకరిస్తున్నామని సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య తెలిపారు.



## యూనిఫామ్ పంపిణీ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని మేఘ్యతండ ప్రైమరీ స్కూల్, రత్యతండ ప్రాథమిక పాఠశాలల్లో సర్పంచ్ భూక్య రాజు నాయక్ ప్రభుత్వ యూనిఫామ్‌ను గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వద్దు పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో సర్పంచ్ తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ళను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య ద్వారా భవిష్యత్తులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రత్యతండ హెచ్‌ఎం నాగేశ్వరరావు, మేఘ్యతండ హెచ్‌ఎం బచు రమేష్, అంగన్‌వాడీ టీచర్ మాలోతు భద్రమ్మ, లక్ష్మి, ఉప సర్పంచ్ మాలోతు వరలక్ష్మి, వెంకన్న పాల్గొన్నారు.

## ప్రమాద బీమా పథకం తెచ్చింది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** డ్రైవర్ల సంక్షేమం కోసం బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రమాద భీమా పథకాన్ని అమలు చేశామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మన్నెం సదాశివా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 2015లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ డ్రైవర్ల కోసం అమలు చేసిన ప్రమాద భీమా పథకంలో భాగంగా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామానికి చెందిన కొడవలికంటి యాకయ్య కుటుంబ సభ్యులకు రూ.5లక్షల భీమా చెక్కును బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడ్‌చర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రజాక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేసు వెంకన్న, మధు, లింగారెడ్డి, వినోద్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

నేషనల్ హైవేపై బెల్టుషాపులు నిషేదించాలి

## ప్రతి దుకాణంలో సిసి కెమెరాలు తప్పనిసరి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** నేషనల్ హైవేపై ఉన్న బెల్టుషాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమంగా మద్యం విక్రయించే దుకాణాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని నేషనల్ హైవే వెంట ఉన్న బెల్టుషాపులు, హోటళ్లు, కిరాణా దుకాణాల యాజమానులను ఎస్‌ఐ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ నేషనల్ హైవే వెంట ఉన్న ప్రతి దుకాణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయించే బెల్టుషాపులలో మద్యంసేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉందని అన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. పల్లెల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మండలంలోని గుర్రంతండ గ్రామంలో నూతన అభివృద్ధి పనులకు మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, సర్పంచ్ ధరావత్ వినోద్ నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కలలు కన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఏది ఏమైనా గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ అన్నారు. రూ.20లక్షల వ్యయంతో గ్రామ పంచాయితీకి భవనం, రూ.12లక్షలతో అంగన్‌వాడీ కేంద్ర భవనం, రూ.30లక్షలతో ఫుడ్ స్టోరేజ్ భవనం, రూ.10లక్షలతో సంఘభవనం, మొత్తం రూ.72లక్షల విలువైన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ 3వ మహాసభలను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాల కొరత, విద్యా సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, సామాజిక న్యాయం, యువత హక్కులు వంటి అనేక సమస్యలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కుక్కడపు శౌరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయితగాని కామేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాత పిహెచ్‌సి స్థలంలో సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని విద్యానగర్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకరావడానికి పాత పిహెచ్‌సి స్థలంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. గురువారం విద్యానగర్ కాలనీలో వైద్య క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, కమిషనర్ నాగరాజులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిహెచ్‌సి భవనం శిధిలావస్థలోకి రావడంతో 2001లో జాన్‌పహడ్ రోడ్డులో నూతన భవనం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో ఓ గదిలో సబ్ సెంటర్ తాత్కలికంగా కొనసాగుతుంది. వినతి పత్రం అందజేసినవారిలో కౌన్సిలర్ శ్రీకాంత్, విద్యాసాగర్ ప్రాంత పెద్దలు అప్పిరెడ్డి, ప్రతాపరెడ్డి, రంగారెడ్డి, తాళ్లనర్సిరెడ్డి, పులజాల పుష్పలత, గుజ్జుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పోరాటం కొనసాగిస్తాం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని మున్సిపల్ మాజీ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కోసం బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో 14వ రోజు కూర్చున్న ఐద్వా మహిళలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లడం ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ప్రతిపాదిత అలైన్‌మెంట్‌ను మార్చకుండా సూర్యాపేట, కోదాడ మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధించే వరకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దీక్షకు బిఆర్‌ఎస్ కౌన్సిలర్ పోతరాజు ఇందుశ్రీ, ధర్మార్జున్, రమణాచారి పాల్గొన్నారు. బుల్లెట్ ట్రైన్‌పై మొదటి అలైన్మెంట్ ఇచ్చే వరకు ఉద్యమం ఆగదని ఐద్వా రాష్ట్ర జనరల్ సెక్రటరీ మల్లు లక్ష్మి అన్నారు. అఖిలపక్ష పోరాట కమిటి దీక్షలో 14వ రోజు గురువారం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలతో పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలో జ్యోతి, వెంకటచంద్ర, సైదమ్మ, రజిత, రమాదేవి, విజయలక్ష్మి, నాగమణి, కిజాబీ, లక్ష్మమ్మ, సైదమ్మ, సుభద్ర, అమృతమ్మ, జానమ్మ దీక్షలో కూర్చున్నారు.



## బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్‌ను మార్చడం తగదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేటకు రైలు మార్గం అనేది ప్రజల కల అని నేడు బుల్లెట్ ట్రైన్ రూపంలో ఆ కల సాకారమవుతున్న తరుణంలో మొదట సూర్యాపేటకు కేటాయించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్‌ను మరో చోటుకు మార్చడం తగదని బిఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 14వ రోజు కూర్చున్న ఐద్వా మహిళలకు బిఆర్‌ఎస్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో సూర్యాపేట జిల్లాకు మాత్రమే రైలు మార్గం లేదని అందుకే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. ఈ దీక్షల్లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎల్గూరి జ్యోతితోపాటు పలువురు మహిళలు కూర్చోగా మున్సిపల్ కౌన్సిలర్ గండూరి కృపాకర్, బత్తుల రమేష్, ఈద ప్రవీణ్, తాహేర్, బానోతు సైదులు, లింగానాయక్, పోతురాజు ఇందుశ్రీ అనిల్ పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సెప్టెంబర్ 7, 8 తేదీల్లో మంచిర్యాలలో జరిగే ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షేమ స్థితిని ఎదుర్కొంటుందని దీని అంతటికి కారణం భారత పాలకవర్గాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలే కారణమన్నారు నాయకులు పోటు లక్ష్మయ్య, కనుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, కనకారావు, బయ్య లింగయ్య పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా కాంపాటి శ్రీనివాస్



**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యుడిగా కోదాడ పట్టణానికి చెందిన కాంపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం కోదాడలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం జరిగేలా చట్ట ప్రకారం వారికి అందాల్సిన సహాయ పునరావస చర్యలు సక్రమంగా అమలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని బాధితులకు అండగా ఉంటూ కమిటి లక్ష్యాల సాధనకు శ్రమిస్తానని శ్రీనివాస్ సందర్భంగా తెలిపారు. కాగా శ్రీనివాస్ నియామకపట్ల పలువురు నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫాంలు, వర్క్‌బుక్స్ పంపిణీ

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ మోడల్ స్కూల్ మునగాలలో విద్యార్థులకు పాటశాల యూనిఫాంలు, వర్క్‌బుక్స్ పంపిణీని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, సైదయ్యగౌడ్, బిఎస్‌గౌడ్, పి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె జానీ, ఎస్‌కె జాకీర్, జిఎస్‌విరావు, ఎన్.రామలింగచారి, పి.సుష్మిత పాల్గొన్నారు.



## రైతు సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పోరాడతా

ప్రజాపక్షం/గరిడేపల్లి: భారతీయ జనతాపార్టీ సూర్యాపేట జిల్లా కిసాన్ మోర్చా సెక్రటరీగా గరిడేపల్లి మండలానికి చెందిన రామినేని అశోక్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రామినేని అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బొబ్బ భాగ్యరెడ్డితో పాటు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో నిరంతరం పోరాడతానని అశోక్ తెలిపారు. రైతులహక్కుల పరిరక్షణ కోసం బిజెపి కిసాన్‌మోర్చా తరపున ముందుండి పోరాడతానని స్పష్టం చేశారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ



ప్రజాపక్షం/మునగాల: సీనియర్ జర్నలిస్టు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్నగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు గంధం రాము ఆధ్వర్యంలో ఆనాధవృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మండల పరిధిలోని ముకుందాపురం సమీపంలోని ఇందిర ఆనాధవృద్ధాశ్రమంలో 45 మంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గాంధీ, సురేష్, కుడుముల సైదులు, గోపాల్, వాసు, సంపత్, శ్రీకాంత్, నజీర్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును కాపాడుకుందాం

ప్రజాపక్షం/నకిరేకల్: ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని,ప్రతి పౌరుడు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అన్నారు.నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని 225వ బూత్ లెవెల్ వార్డు సభలో పాల్గొని ఓటర్ల జాబితా ముసాయిదాను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ఎస్సీ కాలనీ లో శ్రీ శ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈకార్యక్రమంలో వంటిపాక నాగరాజు,వన్నాల రాఘవరెడ్డి,లింగాల వెంకన్న,వంటిపాక అంబేద్కర్, ఏర్పుల తాజేశ్వర్,డి.పరమేశం, వంటిపాక రాములు, గింజల లక్ష్మీ యశ్వంత్ తిరుమలేశ్,వంటిపాక నక్షత్,చెనగొని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రజాపక్షం/డిండి; డిండి మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవరకొండ ఎక్సైజ్ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంచాలన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు విస్తృతంగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా తాటికోల్, కందుకూరు గ్రామాల రైతులకు ఈత, ఖర్జూర మొక్కలను పంపిణీ చేశారు.



## దాతల సహకారం అభినందనీయం

ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రభుత్వ బడులకు దాతలు సహకరించి 40 లక్షల వ్యయంతో అదనపు గదులు నిర్మించడం అభినందనీయమని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాడలో కీ.శే చాడ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు చాడ శ్రీనివాస రెడ్డి, ఎన్ఆర్‌ఐ నిర్మించిన 'చాడ మోహన్ రెడ్డి మెమోరియల్ బ్లాక్' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, మీ లాంటి దాతలు ముందుకు రావడం చాలా అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని సహృదయంతో ముందుకు వచ్చి సుమారు 40లక్షల మెమోరియల్ బ్లాకును నిర్మించిన దాతల సహ




కారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుమోర బాలగంగాధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మండల విద్యాధికారి కె.రఘురాం రెడ్డి, సిఎంఓ లింగారెడ్డి, చాడ మోహన్ రెడ్డి, కూతుర్లు అరుణరెడ్డి, యమున రెడ్డి, శ్రవణ రెడ్డి, కుటుంబ సభ్యులు, ఉప సర్పంచ్ భూమయ్య, ఎఎంసి చైర్పర్సన్ మమత, పిఎస్ హెచ్ఎం కృష్ణవేణి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యువత క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా, ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు క్రీడా కార్యక్రమాలను రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజి రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని, గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ మురళి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ ఆనంద్, స్పోర్ట్స్ బోర్డ్ జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

ప్రజాపక్షం/చివ్వెంల : వికలాంగుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని దురాజుపల్లి గ్రామంలో సంఘం 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన హాజరై జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే వికలాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం సంక్షేమ పథకాలతో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావన్నారు. నిర్ణయాలు తీసుకునే అధి



కార వ్యవస్థలో వికలాంగులకు సముచిత స్థానం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రాల్లో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరి ఈదయ్య, గోగుల శేఖర్ రెడ్డి, పేర్ల సోమయ్య యాదవ్, మున్నా మధు యాదవ్, గుండు శ్రీనివాస్ గౌడ్, కొండ సైదులు యాదవ్ పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలితే చర్యలు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులు, వీధుల్లో పశువులను విచ్చలవిడిగా వదిలివేయడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.వంశీ కృష్ణ హెచ్చరించారు.గురువారం నగరం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్లపై పశువులు సంచరించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు, పశువులు అకస్మాత్తుగా వాహనాల ముందుకు రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదలకుండా తమ సొంత స్థలాల్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉంచుకోవాలని సూచించారు. రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలే యజమానులకు నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు జారీ చేసి, 7 రోజుల లోపు పశువులను రోడ్లపైకి రాకుండా తగిన చర్యలు



తీసుకోవాలన్నారు.7 రోజుల గడువు అనంతరం కూడా పశువులను రోడ్లపైకి వదిలినట్లయితే, సంబంధిత యజమానులపై మున్సిపల్ చట్టం2019 ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను నగరపాలక సంస్థ సిబ్బంది పట్టుకొని గోశాలలకు తరలించడంతో పాటు, పశువుల యజమానులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామనితెలిపారు.పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



## రూ.35 లక్షల మంజూరు

ప్రజాపక్షం/నడిగూడెం: మండల పరిధిలోని చెన్నకేశవపురం గ్రామంలో బిసి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా రూ.35 లక్షల మంజూరు చేయించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్, బిసి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం బిసి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. బిసి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి నిధుల మంజూరు చేయించిన ఎమ్మెల్యే పద్మావతికి గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్క భిక్షపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బుత్మూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, పిఆర్ఎఈ లావణ్య, ఎంపిఓ అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జి.సురేష్ పాల్గొన్నారు.

## అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; విద్యార్థినిలను అసభ్య పదజాలంతో దూషించి, మానసికంగా వేధించి వారి ఆత్మహత్యా యత్నానికి కారణమైన అధ్యాపకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్‌వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపిచంద్ అధికారులను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొల్ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అధ్యాపకుల వేధింపులతో ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినిలు నెత్తికి రాసుకునే ఒక రసాయనం త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గురువారం విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించి బాధ్యులైన అధ్యాపకులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో పాఠశాల వద్దకు వెళ్ళి విద్యార్థినిలు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన వివరాలను పాఠశాల ఎస్‌వోను అడిగి తెలుసుకున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ నరేందర్, ఎంఈవో మాతృనాయక్ తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ధర్నాకు ఉపాధ్యాయులు



ప్రజాపక్షం/నేరేడుచర్ల: రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సంఘం పిలుపుమేరకు పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటంలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమానికి నేరేడుచర్ల నుండి ఉపాధ్యాయులు తరలివెళ్లారు. జిల్లా ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆర్.శీనయ్య, ఎన్.నర్సింహారావు, సిహెచ్ వెంకటేశ్వర్‌రావు, కె. అన్నపూర్ణ, వి.నాగమణి, ఆర్.మానస, పి.వెంకటేశ్వర్లు, టి.రాఘవరెడ్డి, వి.శ్రీనివాసరావు, ఎ.అశోక్‌కుమార్, కె.గురవయ్య, కెఆర్ శ్యామ్‌సుందర్ రావు, ఎల్లయ్య, గోపి, అక్కయ్యబాబు పాల్గొన్నారు.

## యూరియాను పాత పద్ధతిలోనే విక్రయించాలి

ప్రజాపక్షం/గుండాల; యూరియాను పాత పద్ధతిలోనే విక్రయించాలని గురువారం గుండాల మండల పరిధిలోని సుద్దాల యూరియా గోడౌన్‌కు రైతులు తాళం వేశారు. ఈసందర్భంగా జిల్లా మాజీ వైస్ చైర్మన్ గద్దమీది పాండరి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ యూరియా యాప్ ద్వారా రైతులకు యూరియా దొరకాలంటేనే కష్టంగా మారిందని, యూరియా ఎప్పుడు ఆన్‌లైన్‌లో ఉంటుందో లేదో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో యూరియాను అందజేసిన విధంగానే రైతులకు విక్రయించాలని కోరుతూ రైతులతో కలిసి సిఈవో కు వినతి పత్రం అందజేశారు.



## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త అన్న కుమారుడు సందీప్ శ్రావణిల వివాహం గురువారం హైదరాబాద్‌లోని నాగోల్ రింగ్‌రోడ్డు వద్ద గల అనంతుల అంజిరెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అవగాహన పెంచుకోవాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో సామాజిక అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుర్కపల్లి ఎస్ఐ శివకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద మందులతో ఆరోగ్యం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రకృతి సిద్ధమైన ఆయుర్వేద మందులతో ఆరోగ్యం ఏర్పడుతుందని సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయుర్వేద ఉత్పత్తులతో బస్టాండ్ ఎదురుగా పాత ఆదర్శ పాఠశాల పక్కన వస్కుల యాదయ్య నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుర్వేదిక్ వేడాలెక్స్ స్టోర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్, ప్రజా ప్రతినిధులను యాదయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదుపై అవగాహన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని లెంకలపల్లి గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం డిజిటల్ క్రాప్ సర్వే,పంట నమోదుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సాహసు మాట్లాడుతూ గ్రామంలో పర్యటించే వాలంటీర్లకు రైతులు సహకరించి తమ పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.వానాకాలం మెలకువలు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వానాకాలంలో నెలకొన్న ఎండ తీవ్రత పరిస్థితుల్లో పత్తి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయితగోని పద్మ, ఉప సర్పంచ్ శంకర్, ఏఈఓ అరుణ, రైతులు పాల్గొన్నారు.



# మానసిక ఆరోగ్యంతోనే సంపూర్ణ జీవితం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: శరీరానికి ఎంతటి ప్రాధాన్యం ఇస్తామో, ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యాన్ని కూడా అంతే జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలోని సిద్ధార్థ పారామెడికల్ కళాశాల ప్రాంగణంలో గురువారం తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానసిక వికాసం, ఆరోగ్యం అనే అంశంపై ప్రత్యేక చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలామంది మానసిక ప్రశాంతతకు దూరమై అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. ఉత్సాహకరమైన ఆలోచనలు, ఉన్నతమైన లక్ష్యాలు, మంచి నడవడిక ఉన్నప్పుడే ఏ వ్యక్తి అయినా సంతోషకరమైన జీవితాన్ని గడపగలడని స్పష్టం చేశారు. నిరంతరం సెల్‌ఫోన్లకే పరిమితమై విలువైన సమయాన్ని పాడు చేసుకుంటూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ముత్తినేని ఉదయ్, ప్రిన్సిపాల్ కొంగరి స్రవంతి, రమణ, ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ క్రాప్ సర్వే పనులను పర్యవేక్షణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు సాగు చేసిన పంట వివరాలను సేకరించే డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో గురువారం సాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే పనులను అధికారులు నేరుగా పరిశీలించారు. మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి రుషేంద్రమణి, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు జి. సతీష్, జి. నరేష్ నిర్వహిస్తున్న పంటల నమోదు ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ సర్వే నంబర్లలో రైతులు వేసిన పంట క్షేత్రాలను స్వయంగా సందర్శించి, సర్వే జరుగుతున్న విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం సర్వే పనుల పురోగతిపై వాలంటీర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు జి. సతీష్, జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలన సక్రమంగా జరగాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ ప్రక్రియ కొనసాగుతోందని మిర్యాలగూడ ఆర్డీవో ఎస్.రమణారెడ్డి తెలిపారు. గురువారం రోజున పట్టణంలోని 47వ, 39వ వార్డులలో పర్యటించి ఎస్ఐఆర్ నమోదు విధానాన్ని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు, బిఎల్ఏలు , స్థానిక ప్రజలతో ఆయన మాట్లాడారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, జాబితాలో పేర్ల సవరణలు, కొత్త నమోదుల విషయంలో ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని ఆదేశించారు.అనంతరం మాడ్గులపల్లి మండలం గండ్రవానిగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. అక్కడ కూడా ఓటర్ల జాబితా సవరణలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ డిఏఓ జె శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సతీష్, బిఎల్ఓ విజయలక్ష్మి , నాయకులు రేపాల రమేష్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత నైపుణ్యాలు మన ప్రగతికి సోపానాలు...

**ప్రజాపక్షం/భువనగిరి :**వ్యక్తిగత నైపుణ్యాలు మన ప్రగతికి సోపానాలు అని యంగ్ ఇండియా యంగ్ లీడర్ షిప్ సంస్థ వ్యవస్థాపకులు వైద్యరత్న డాక్టర్ చావ రాజ్ కుమార్ అన్నారు. భువనగిరిలోని ప్రభుత్వ గంజ్ హైస్కూల్ భువనగిరిలో జరిగిన యంగ్ ఇండియా యంగ్ లీడర్ షిప్ one stop solution for youth సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన టౌన్ ఎస్‌హెచ్ఓ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క శక్తిని గుర్తించి నూతన ఆలోచనలు మన అభివృద్ధికి మార్గాలు ఏర్పడతాయని పేర్కొన్నారు పాఠశాల ప్రిన్సిపల్ ధనుజయ, ఇంచార్జీ ప్రిన్సిపల్ ప్రభాకర్, మూర్తి, వ్యవస్థాపక సంస్థ అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డిసార్, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## సాంకేతిక యాజమాన్యంపై అవగాహన

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఎటిఎంఎ)లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు సమీకృత వ్యవసాయం పైన గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త ఎస్. నర్సింహా రెడ్డి (రిటైర్డ్) సాగులో మెళుకువలు పశు పోషణ గొర్ల పెంపకం కోళ్ల పెంపకం, కూరగాయల సాగు చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఆలేరు ఏడిఏకె నిర్మల, స్థానిక వ్యవసాయ అధికారి పి.పాండురంగ చారి, డి.స్వప్న, అడ్డగూడూరు గ్రామా వార్డ్ మెంబెర్స్ బైరెడ్డి సందీప్ రెడ్డి, షైక్ సమీర్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ.అనూష పాల్గొన్నారు.

## రూ.500 బోనస్ కోసం నమోదు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** ఈ వానాకాలం సన్న వరి రకాల సాగు చేసిన రైతులు రూ.500 బోనస్ కోసం నమోదు ప్రక్రియ చేసుకోవాలని తిరుమలగిరి సాగర్ మండల వ్యవసాయ అధికారి హర్షిత తెలిపారు. ఈ వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న వరి విత్తనాలను సాగు చేస్తున్న రైతులకు ప్రతి క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన 7 సన్న రకాలు:బీపీటీ 5204 సాంబ మసూరిఆర్ఎన్ఆర్ 15048 తెలంగాణ సోనాహెచ్ఎంటీ సోనాజై శ్రీరామ్కోఎన్ఎం 1638డబ్ల్యూజీఎల్ 44కెఎన్ఎం 7715 అర్హత కలిగిన రైతులందరికీ బోనస్ అందేలా రైతుల వివరాల నమోదు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.సెప్టెంబర్ 10 గడువులోగా సన్న వరి సాగు చేసిన రైతుల వివరాలు తప్పనిసరిగా నమోదు కావాలన్నారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తాం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అర్హులందరికి ఓటు హక్కు కల్పిస్తామని దేవరకొండ ఆర్డీవో పరిటాల పద్మప్రియ గురువారం మండల పరిధిలోని గాజీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత సర్ ప్రక్రియ అవగాహన సమావేశంలో అన్నారు. నోటీసులు వచ్చి అర్హులైన వారు సరైన ధృవీకరణ పత్రాలు బిఎల్‌వోలకు ఇచ్చి తిరిగి ఓటు హక్కును కల్పించుకోవాలని సూచించారు. బిఎల్‌వోలకు నోటీసులు తీసుకున్న వారు సహకరించి ఓటు హక్కు కల్పించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు నమోదు చేసుకోదలచిన వారు ఫారం6లో వివరాల నమోదు చేసి బిఎల్‌వోలకు సరైన పత్రాలతో అందించాలని అన్నారు. ఈ అవగాహన సమావేశంలో తహశీల్దార్ నరేందర్, డిటి ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్పంచ్ బుడిగెపాక పార్వతమ్మ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి, జిపివో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ ఆల్‌ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహా రెడ్డి భవన్‌లో జరిగిన సిపిఎం సూర్యాపేట మండల, త్రీ టౌన్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట పురటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభల విజయవంతానికి సూర్యాపేట జిల్లా నాయకత్వం కృషి చేయాలన్నారు. మండల కమిటి సభ్యులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేకనబోయిన శేఖర్, చిట్లంకి యాదగిరి, మేరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై స్పందించిన కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ (నూతనకల్) :** నూతనకల్ మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన మార్గదర్శి యువజన సంఘం అధ్యక్షుడు ఈగ ప్రసన్న కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను జిల్లా కలెక్టరేట్‌లో కలిసి సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్లు, లైబ్రరీ, రైతుల తదితర సమస్యల గురించి తెలుపగా కలెక్టర్ స్పం దించి సంబంధిత అధికారులతో మాట్లాడి కావల్సిన నిధులను కేటాయించాలని ఆదేశించారు.

## తిలక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/చింతపల్లి :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త జాల తిలక్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకలు ,గాయకుడు ఆరెకంటి జగన్, చెట్టిపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, మురళీ, వంశీ, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు



## ఆశీర్వాదం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం తాజ్పూర్ గ్రామానికి చెందిన పందుగ భాగ్యమ్మ శ్రీనివాసుల కుమారుడు బిఆర్ఎస్ యువజన నాయకులు పందుగ సందీప్ హారతిల వివాహం బుధవారం జరిగింది. గురువారం వారి నివాసంకి వెళ్లి నూతన వధూవరులను భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, గ్రామ సర్పంచ్ సంతోష శ్రీనివాస్‌లు ఆశీర్వదించారు.

## శాంతిభద్రతల్లో కీలకంగా వ్యవహరించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో శాంతిభద్రతల్లో కీలకంగా వ్యవహరించాలని అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. పోచంపల్లి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా డ్రగ్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. డిపార్ట్మెంట్ అంతర్గత వ్యవహారాలలో పారదర్శకంగా ఉండాలనీ డ్రంక్ అండ్ డ్రైవ్ పగడ్బందీగా నిర్వహించాలని ప్రమాదాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ పెట్రోలింగ్ తో నిత్యం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి కోరారు. సిఐ సతీష్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె.జగన్ ఎస్సై లైలా, పోలీసులు ఇతర సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## తుర్కపల్లి ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీని గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాలతో సన్మానించి, సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు పెండెం రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.కొండల్, ప్రధాన కార్యదర్శి పులిగిల్ల స్వామి, కోశాధికారి ఎండి చాంద్ పాషా, గౌరవ సలహాదారుడు షేక్ బురాన్, సహాయ కార్యదర్శి బేతాళ బాబు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, సర్పంచులు భూక్య రాజారాం నాయక్, సోన్నాయిల రఘు, కొండాపూర్ మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలను వెంటనే మరమ్మతు చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పల్లెపాడు ప్రధాన రహదారిలో భాగమైన మునిపంపుల గ్రామ పరిధిలో రహదారి ప్రమాదకరంగా మారిందని, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి, మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే మరమ్మతులు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆయన ఆర్అండ్బీ అధికారులను కోరారు. సీపీఎం మునిపంపుల గ్రామశాఖ ఆధ్వర్యంలో రహదారి సమస్యపై ఆర్ అండ్బీ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ రామన్నపేట పల్లెపాడు ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాలు,ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతుందని తెలిపారు.మునిపంపుల గ్రామంలో రహదారి పలుచోట్ల పూర్తిగా దెబ్బతిని పెద్ద



గుంతలు ఏర్పడ్డాయని, వర్షాలు కురిసినపుడు గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తోలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, నాయకులు మేడి ముకుంద, ఉండ్రాతి నర్సింహా, జోగుల శ్రీనివాస్, కుక్కదం స్వామి, పొన్న ఉప్పలయ్య, ఉయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉద్యోగ జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటెడ్ కార్మిక పెన్షనర్ల సమస్యలను పరిష్కరణ కోసం జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు వేలాది మందితో ఆందోళన మహా ధర్నా కార్యక్రమం పెద్దయెత్తున నిర్వహించారు. ఈ మహాధర్నాలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పదేపదే హామీ ఇస్తున్న సమస్యల అమలుకు నోచుకోలేక అనేకసార్లు వేచి చూసి చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఉద్యోగ సంఘాలను పిలిచి సుమారు 3.00 గంటల పాటు చర్చలు జరిపి స్వయంగా హామీ ఇచ్చినప్పటికిని నేటి వరకు ఎలాంటి అమలుకు నోచుకోలేదు. అందువల్లనే ఉద్యోగులు నేడు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇట్టి ఆందోళన కార్యక్రమంలో ముఖ్యంగా ఉద్యోగులకు నగదు రహిత వైద్యం(ఇహెచ్ఎస్) పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు అమలు జరపాలి, రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ మేరకు పిఆర్‌సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలి, ఉద్యోగులకు రావలసిన 6 పెండింగ్ డిఎలను ఒకేసారి ఏక మొత్తంలో విడుదల చేయాలి, నూతన పెన్షన్ విధానం (సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఒపిఎస్)ను వెంటనే అమలుపరచాలి, ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు రావలసిన పెండింగ్ బిల్లులను ఏకకాలంలో ఏక మొత్తంలో విడుదల చేయాలి, 317 GO బాధితులకు న్యాయం



చేయాలి, 190 GOను అన్ని శాఖలలో అమలుపరచాలని మహాధర్నాలో తీర్మానించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వెంటనే తమ న్యాయమైన డిమాండ్లనునెరవేర్చాలని, లేని పక్షంలో సెప్టెంబరు 10వ తేదీన లక్షలాది మంది ఉద్యోగులతో ఛలో హైదారాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ జే.ఏ.సి సెక్రెటరీ జెనరల్ ధరణికోట భగత్, అడిషనల్ సెక్రెటరీ జెనరల్ కుంట్ల అమరేందర్ రెడ్డి, కొచ్చైర్మెన్ ఎం.యాదయ్య, చీకూరి జగన్, పదురి శ్రీకాంత్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి, డిప్యూటీ సి.ఈ.ఓ.శ్రీనివాస్, టి.ఎన్.జి.ఓ జిల్లా కార్యదర్శి ఎం.డి.ఖదీర్, కోశాధికారి కంచనపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె.మోహన్ రెడ్డి, బి.బాలరాజు, అరుణ, ఆర్. శైలజ, కె.ఆనంద్, ఎం.డి. అజీజ్ అలీ ఖాన్, డాక్టర్ పి. శ్రీకాంత్, వి.అశోక్ కుమార్, కె.వినోద్ రెడ్డి, మొయిజున్నిసా బేగం, అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళ సమానత్వ దినోత్సవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** మహిళా సమానత్వం దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు సమానంగా గౌరవించబడ్డప్పుడే ఆ సమాజం సుభిక్షంగా ఉంటుందని ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని శాస్త్రాలు చెబుతున్నాయి కావున స్త్రీలను ఆదరించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్.రత్న మంజుల, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.లక్ష్మీ నీలిమ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఎం.అనితతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** పిఆర్ ఫౌండేషన్ అధినేత బీజేపీ రాష్ట్ర నాయకులు పి.వి శ్యామ్ సుందర్ రావు జన్మదినం పురస్కరించుకొని పొట్ట నవీన్ కుమార్ టీం (పిఎన్‌కె) ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రం కొండమడుగు మెట్టు వద్ద మంగళ మైసమ్మ గుడి ఆవరణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొండమడుగు సర్పంచ్ కడెం పాండురంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంపటి సుదర్శన్, చెవ్వగోని గణేష్, బరిగల రవికుమార్, పొట్ట మహేష్, పొట్ట భాస్కర్, పంజాల ప్రవీణ్ గౌడ్, సురకంటి హరిప్రసాద్ రెడ్డి, పొట్ట లింగం, పొట్ట మధు, పొట్ట సాయి తేజ, కౌశిక్ పటేల్, చిన్ను, శివ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్‌సిసికి 67 మంది క్యాడెట్లు ఎంపిక

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆరమ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, భువనగిరి దేశ్ముఖ్లో ఎన్‌సిసి నమోదు 2026 ప్రక్రియలో 67 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీలత గురువారం తెలిపారు. 7 (టి) గరల్స్ బెటాలియన్ ఎన్‌సిసిఐ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపిక జరిగినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులను శారీరక దారుఢ్య పరీక్షలు, క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు డ్రిల్ వంటి వివిధ అంశాల ఆధారంగా సమగ్రంగా పరీక్షించారు. సుబేదార్ రష్పాల్ సింగ్, హవల్దార్ మనీష్ రిచారియాలు అభ్యర్థుల ప్రతిభను క్రమబద్ధంగా అంచనా వేశారు. ఎన్‌సిసి ఆఫీసర్ డా.రూప పర్యవేక్షించారు. హవల్దార్, ముస్తఫా, హవల్దార్, రాము హవల్దార్, మధు డైరెక్టర్ కల్నల్ రాజా దత్తా ఎంపికైన క్యాడెట్లను అభినందించారు.

## తాత్కాలిక ప్రాతిపదికన మహిళా ఉద్యోగుల కోసం దరఖాస్తులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలంలోని మోడల్ స్కూల్‌కి అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహంలో పని చేసేందుకు హెడ్ కుక్ COOK, అసిస్టెంట్ కుక్ రాత్రి కాపలా దారుడు, ఏఎన్ఎం కొరకు తాత్కాలిక పద్ధతిన నియామకం కొరకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ, ఏడవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తిన అర్హత ఆసక్తి గల అభ్యర్థులు వయసు 18 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని వచ్చే నెల 3 వరకు చివరి తేదీ.

## రూ.50 వేల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మోటకొండూరు :** ఆపదలో ఉన్న తమ పాఠశాల ఉపాధ్యాయుడి కుటుంబానికి నేనున్నాను అంటూ మానస విద్యామందిర్ హైస్కూల్ (బిఎంఆర్ఎస్) చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన పాఠశాల మాజీ మ్యాథ్స్ టీచర్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయంతో పాటు ఆ కుటుంబానికి శాశ్వత భరోసానిచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గల మానస విద్యామందిర్ హైస్కూల్లో నిరుడేముల సంతోష్ గతంలో మ్యాథ్స్ టీచర్గా పనిచేశారు. ఆయన అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సంతోష్ మృతికి సంతాపంగా బుధవారం పాఠశాల ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయనకు అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సచిన్, పిఈటి శ్రీలత, నవనీత అనిఫ్, ఉపాధ్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి మున్సిపాలిటీ 16వ కౌన్సిలర్ ఉదయ్ శారద కూతురు వివాహంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరున ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్ తహరా బేగం మజర్ పాషా జహంగీర్, తాజ్ వస్తువుల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, అనంతారం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల, రామారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలలోని సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించుకొని తోబుట్టువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రజిని కుమారి, సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు ఉషశ్రీ, అనిల్, తిరుపతి, వేణు, సుధాకర్, శ్రావణి, స్వేత విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతోపాటు చెట్లను కుటుంబ సభ్యులుగా భావించి సంరక్షించాలనే సందేశంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినూత్న రీతిలో వృక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వృక్షాబంధన్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఎక్ క్లబ్ యంగ్ లీడర్స్, వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థినుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చెట్టుకు రాఖీ కట్టి వృక్షాలను సంరక్షించాలనే సందేశాన్ని అందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నడిగూడెం:** కొల్లు పాపయ్యచౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృక్షానికి రాఖీ కట్టి ముందస్తు వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి మౌలానా సూచన మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రకృతి రక్షణకు చక్కని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిరాజుద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, జుట్టుకొండ నవీన్, ఏపూరి పర్వతాలు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తోడబుట్టిన అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య ఉండే పేగుబంధానికి, అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలను స్థానిక హౌసింగ్ బోర్డు పరిధిలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎంతో కోలాహలంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో పాఠశాల ప్రిన్సిపాల్ కే కే జయరాజన్, డైరెక్టర్ జీస్సీ జయరాజన్ పాల్గొని విద్యార్థులకు రాఖీ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుజయ్‌కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ రాధిక, ఐఐటీ ఇంచార్జ్ యరగాని ప్రసాద్, కార్యక్రమ ఇంచార్జు రోజా, హరిక, ఆఫీస్ ఇంచార్జ్ రేపాల రవి కుమార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పాఠశాల స్థాయిలో సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు రక్షాబంధన్ వంటి పండుగలు ఎంతగానో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రక్షాబంధన్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్‌రెడ్డి, ఒట్టే మాధవి, తుమ్మలూరి శ్రీనివాస్‌రెడ్డి, ధీరావత్ జలరం, నారాయణ చంద్రకళ, రేణుక పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఆడపిల్లలను వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్ఐ గోపతి సతీష్ హెచ్చరించారు. విద్యార్థినులు, యువతులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. రాఖీ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని కోరుతూ రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గోపతి సతీష్తో పాటు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి రక్షణ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,జిల్లా కమిటి సభ్యురాలు పెద్ది అక్షిత,మండల నాయకులు మహేష్,శ్రావ్య, అనూష,పల్లవి,మానస,నవదీప్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రాఖీ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పోలీసులకు విద్యార్థినిలు గురువారం రాఖీ కట్టారు.సిఐ మన్మధకుమార్,ఎస్సై కనకటి యాదగిరి,అజయ్‌భార్గవ్,కృష్ణమల్ సూర,రవీందర్‌లకు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు.రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్,కార్యదర్శి తీగుళ్ళ శ్రీనివాస్,నాయకులు సుర్వి అరవింద్,పోలేపల్లి మల్లేష్,చంద్రిక,శ్రీవల్లి,పావని,శిరీష,దీప తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శిగా దుబ్బాక సంజీవ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఏఐటీయూసీ జిల్లా నూతన కమిటీలో జిల్లా సహాయ కార్యదర్శిగా దుబ్బాక సంజీవ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా మూడో మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా దుబ్బాక సంజీవ మాట్లాడుతూ సమస్యల కార్మికుల పరిష్కారానికి , హక్కుల సాధనకు ఐఐటిసి ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని సంజీవ తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భార్య,భర్తల మధ్య గొడవతో మనస్థాపం చెంది ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ మునిసిపాలిటీలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం జింకిభద్ర గ్రామానికి చెందిన అంబటి జానకీరావు(32) గత కొంతకాలంగా భార్యతో కలిసి చౌటుప్పల్ పట్టణంలో ఓ వెల్డింగ్ షాప్‌లో పని చేస్తున్నాడు.ఈ మధ్యకాలంలో భార్య,భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీనికి తోడు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడి తమ్ముడు అంబటి జోగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ జి.మన్మధకుమార్ తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఓటర్ల జాబితాలో పేరు పదిలం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా ఓటర్ లిస్ట్ 2026లో అభ్యంతరాలున్నప్పటికీ సరైన ఆధారాలు ఉంటే ఓటర్ల జాబితాలో పేరు పదిలంగా ఉంటుందని ఆందోళన చెందవలసిన పనిలేదని పోచంపల్లి తహసిల్దారు పి.శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సర్ 2026లో భాగంగా సవరించిన ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం మండల వ్యాప్తంగా మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల గ్రామసభలలో కేటాయించిన అధికారులు చదివి వినిపించారు. పోలింగ్ బూతుల వారిగా ఓటరు జాబితా 2002 ప్రకారం లిస్టులో పేరు లేని వారిని గుర్తించినట్లు వార్డుల వారిగా సంఖ్య వివరాలను వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ కమిషనర్ అంజన్ రెడ్డి కౌన్సిలర్లు ఇతర సిబ్బంది పట్టణవాసులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా అలివేలు

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కైతాపురం గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు కొలుకులపల్లి అలివేలు,ప్రధాన కార్యదర్శిగా చిన్నకొండూర్ గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు తీగుళ్ళ రమణ,కోశాధికారిగా ఎల్లగిరి గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు శాఖ సుమలత లను గురువారం ఎన్నుకున్నారు.మండల మహిళ సమాఖ్య 23వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం గురువారం చౌటుప్పల్‌లోని మహిళా భవనంలో జరిగింది.ఈ సందర్భంగా మండల మహిళ సంఘం కమిటీని డిపిఎం కట్ట వెంకటేష్ సమక్షంలో ఎన్నుకున్నారు.35మంది ఈసి సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఏపిఎం యాదయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసిలు విమల,నర్సింహ్మా,కల్పన,అకౌంటెంట్ ఇందిరా ఆపరేటర్ మల్లేష్,ఆయా గ్రామాల సంఘబంధం అధ్యక్షులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్‌లో మునిపంపుల గ్రామానికి చెందిన మిర్యాల శ్యాంసుందర్ కుమారుడి వివాహం జరిగింది. ఈ వివాహానికి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేశం, మోటె రమేష్, ఎండి.జమీరుద్దీన్, యాదాసు యాదయ్య, రచ్చ రమేష్, ఎండి హంజాద్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ - విజయవాడ హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు హైవే పెట్రోలింగ్ పెంచడంతో పాటు, ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా స్థాయి జాతీయ రహదారి టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్ణయించింది.ఈ మేరకు గురువారం స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.బుధవారం తెల్లవారు జామున సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం మొదలుకొని, జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై సమీక్షించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, దాబాలు, హోటళ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై డ్రైవర్లు, ప్రజలు, వాహనదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.



జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా నిబంధనలు పాటించాలని, వ్యక్తిగత భద్రతలో భాగంగా సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,హైవేపై పెట్రోలింగ్ పెంచాలని,1033 హెల్ప్ లైన్ పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, ఆర్ అండ్ బి, జాతీయ రహదారి,వైద్య ఆరోగ్యం, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.